కాశీం 22kt. రోల్డుగోల్డు

నగలవర్తకులు

నవీనపద్ధతులపైన శాస్త్రీయముగ తయారు చేయబడినవి. వన్నె, తళుకు, నాణ్యము నందు శుద్ధబంగారముతో సరిగా నుండును. కాశీం 22 కార్టు రోల్డుగోల్డుకును అసలు బంగారమునకు భేదము కనిపెట్టుట కష్టము. 5 సంవత్సరాలు గ్యారంటీ యివ్వబడును కోరినవారికి క్యాటలాగు ఉచితముగా పంపబడును

కాశీం బ్రదర్స్

192, చైనాబజారు రోడ్డు, మదరాసు

COPYRIGHT N.P.B.



ఇప్పుడే వెలువడింది!

200 పేజీలు 70 వ్యాసాలు

14 కథానికలు • 8 వినోద రచనలు

2 నవీనకాంకికలు • 4 జీవితకథలు

7 విమర్శలు • 6 సాంఘికములు

కవిత • రాజకీయం • శాస్త్రం • పరిశిష్టం

ఆనందవాణి

దీపావళి కానుక

సుప్రసిద్ధ ఆంధ్రమహాశయుల సృష్టి. సరికొత్త భావాలతో స్వతంత్ర వీచికలతో ఉద్రూత లూగించే ఉజ్వల రచనలు

నాలుగు ఆర్టు చిత్రాలు • అనేక వ్యంగ్య చిత్రాలు

ఆనందవాణి

సాలు చందా ... రు 14 లు

సాలుసరి చందాదారులకు ఈ ప్రత్యేక సంచిక ఉచితము.

వెల:రు.1-4-0

ఆనందవాణి ఆఫీసు .. 12, తంబుశెట్టి వీధి .. మదరాసు 1.



దీపావళి వర్తమానము

రంగులు, రసాయన ద్రవ్యములు, చేనేత వస్త్రములు, సరుకు సిద్ధముగా నున్నది.

ఛత్రభుజ్ కే. మావ్‌జీయును,

డిస్ట్రిబ్యూటర్లు: ఆసర్ అండ్ కంపెనీవారును

అభినందనము లర్పిస్తూ ప్రత్యేకసరుపాయములను ప్రకటిస్తున్నారు.

కోటుగుడ్డలు, చొక్కాగుడ్డలు, చీరెలు, దుప్పట్లు,

టేపాయి, మేజాగుడ్డలు.

అందమైన డిజైనులు, వెలిసిపోని రంగులు.

కొత్తసంవత్సరానికి కొనండి.

ప్రదర్శనశాల: 23, గోవిందప్ప నాయక్ వీధి, జి. టి. మదరాసు.

206, ఈస్టు మారెట్ వీధి, మధుర, (ఎస్. ఐ.)

కాలికట్, కన్నమూర్.



75 సంవత్సరముల పైనుంచి

1871 సంవత్సరములో ప్రజాస్వామిక సూత్రములపై స్థాపించబడి, బాంబే మ్యూచువల్ తన మొదటి పాలసీ జారీచేసినది. నాటి నుండి, నేటివరకు, సాధ్యమైనంత తక్కువ వ్యయంతో, సాధ్యమైనంత ఎక్కువ భీమా ప్రయోజనము నొసంగుటకు, ఈ కంపెనీచేయుచున్న నిరంతర యత్నము ఫలించినది. భీమా చేయువారిలోను, చేయించువారిలోను కంపెనీ గడించిన ప్రతిష్ఠయే ఈవిషయమును విశదపరచుచున్నది.

ది బాంబే మ్యూచువల్ లైఫ్ అస్యూరెన్సు సొసైటి లిమిటెడ్.

ప్రతి పట్టాదారు ఈ కంపెనీలో వాటాదారు

ధారాళములైన షరతులమీద ఏజెంట్లు కావలెను.

వివరములకు:

ఎస్. ఎ. రామస్వామి అండ్ బ్రదర్సు.

మద్రాసు శాఖాని,

తిరువాన్కూర్, కొచ్చిన్ సంస్థానములకు

చీఫ్ ఏజెంట్లు.

బాంబే మ్యూచువల్ బిల్డింగ్,

878, ఎస్ప్లనేడ్, మద్రాసు.


కథ

# ఓడరేవు జేరింది

యస్.యస్. రాజపుతానా (ఓడ) పేరుమీద వస్తున్నాడనే వార్త అందుకున్న లక్ష్మి రెండురోజులుముందే 'తాజ్ మహల్'లోని గది తీసుకుని కనిపెట్టుకుని ఉన్నది. ఆ మెలేప్పటికీ ఆ పులూరాలేదు... కొద్దిమంది స్నేహితులు పూలదండలతోను, నిశ్శబ్దులు పెన్సిల్, కాగితములతోను ఓడ రేవుకు జేరారు...

రేవు ఉదయం 8 గంటలకి ఓడ రేవు జేరుతుంది. అలనిశ్శబ్దంగా ఇంకా నేనేహీరుడు- తనలాగే ఐ. సి. యస్. పరీక్షకు వచ్చినా, ఉత్తీర్ణుడు కాలేక బాధపడ్డా చదివి ఇతనితో ప్రయాణం చేస్తున్నాడు.

అతనన్నాడు—'ఏమోయ్, బాధపడ్డా! నీజీవితం మా బానిసజీవితంకంటే బాగుంటుందోయ్.'

బాధపడ్డా అన్నాడు- 'అట్లా అంటావేమి, రావూ? నీకున్న అధికారం లేవరికున్నాయ్? ఓ పిల్లాడికి కిరీటధారణమువ్వు—మేం జనసామాన్యాన్ని కొట్టుకుతినాలి.'

రాబోయే పదవి, అధికారం మొదలైన వాటినిగూర్చి ఆలోచిస్తున్న రావుకు రాత్రి చాలా కాలం గడిచేవరకూ నిద్రపట్టలేదు. "కాలంమారింది. పూర్వపు కలెక్టర్లకున్న అధికారాలు, జులుంబాట్లు, గౌరవం ఇప్పటివాళ్లకి లేవు. దేశంలో జాగ్రత్తతోను, జాగ్రత్తతోను పనిచేయవలసిన రోజులివి. ప్రతివాడూ తెలివిమీరిపోయాడు. ఇప్పుడు కలెక్టరంటే అధికారిఅవడం కంటే పెద్దకాకరు అనుకోవలసిన రోజులు వచ్చాయి. ఏవిధంగా ప్రజాసేవచేసి వారి గౌరవం, ప్రేమ సంపాదించగలం అనేదే ఇప్పటి మూర్ధాభిషిక్తుడుకూడా ఆలోచించవలసిన కాలం ఇది. అట్లాంటప్పుడు ఒక ఐ. సి. యస్. ఆఫీసరొక లెక్కా, పత్రమా? పాపం! లక్ష్మి కష్టపడి రేపు రేవుకి వస్తానని వార్తపంపింది. ఎన్నాళ్లైంది చూచి! ఎంత లెంత కష్టాలు పడిందో? ఈ రోజుల్లో డబ్బు విచ్చలవిడిగా ఖర్చుచేయగల్గినవాళ్లే బాధలుపడుతూంటే, పాపం, లక్ష్మియొక్క పాట్లు ఊహించుకోవలసిందే!.....అబ్బా! మనదేశంలో ఎంత మార్పులు వచ్చాయిరా? బ్రిటిషు పత్రికల్లోని విషయాలే చాలామార్పులు వచ్చాయని సూచిస్తూంటే నిజంగా ఎటువంటి నూతనప్రబోధం కలిగిందో దేశంలో..... అయినా మహా తుమ్మడు....."అనుకుంటూ అనేకవిధాల పరుగెత్తుతున్న అతని ఆలోచనలొక్క సారిగా, అతనికి తెలియకుండానే జగిపోయాయి.....

రావు భార్యలక్ష్మితో వెళ్లుకున్నాడు. డ్రైవర్ కారు నొక భవనంవద్ద ఆపినాడు. ఆ భవనంలోకి వారిద్దరూ దిగివెళ్లారు. ఒకచోట ఒకవృద్ధుడు పెద్ద కాగితపు దస్త్రాలమధ్యని కూర్చుని ఏమిటో ఆదే ధోరణిలో వ్రాస్తున్నాడు. ప్రక్కని రావు, లక్ష్మి నిలబడిన సంగతే తెలియకనికి.

"ఏయ్, ఏమి టా దస్త్రాలన్నీ?"అని అడిగాడు రావు. "యివన్నీ జరూబదీ కాగితాలు. కొత్తకలెక్టరు వస్తున్నాట్ట గల్లుకుసూస్తాలూ సెలవుపెట్టారు. అందరి పనీ నాపైత్తిమీద పడింది. కలెక్టరుకేం? ఏదోవస్తాడు, తింటాడు, పోతాడు! నా కష్టాలతనికేం తెలుస్తుంది?...వెళ్లు నాయనా నువ్వు అట్లా నిలబడితే నాపని చెడగొట్టడానికేగాని ఉపకారం... అవ్వ...ఉపకారం?...నడు"అని ఆముసిలి మళ్లా కాగితపు మాపులుమధ్య మునిగిపోయాడు.

ఇంకా కొంచెందూరం వెళ్లేసరికి రోగి ఒకడు మంచంమీద పడిఉన్నాడు. ప్రక్కను ఒక యువ్వవతి కూర్చుండి తిట్లు తిడుతూ ఉన్నది. రావుకార్య "ఏమిటక్కా, ఎవరిదల్లా తిడుతున్నావు? ఈ రోగి ఏమిటి, నీ తిట్లేమిటి?" అని అడిగింది.

ఆ యువ్వవతి "నీకేమున్నా, నీకు నా కష్టమేం తెలుస్తుంది?...ఈమన నా మామగారు. జాతర్తకుపోవడంలోనే ఉద్యోగము. ఈయనకి ప్రాణంమీదికివచ్చిందని తంతిచ్చాను. ఆయన వెలువుదొరకలేదని మళ్లా జవాబిచ్చారు. ఇవేమి ఉద్యోగాలమ్మా...వాళ్ళకి నా ఉసురు తగలదూ?!...అంటూ మళ్లా తిట్లు ప్రారంభించింది.

రావూ, అతనిభార్య ఇంకా కొంచెము ముందుకు వెళ్లారు. కొన్ని పూరిగుడిసెలు కనబడ్డవి. ఎముకలపోసులాగుండే మనుష్యులు కొందరు ధాన్యాన్ని బస్తాలలోకి, బళ్లమీదకి ఎక్కిస్తున్నారు వారి చుట్టూ ఎముకల పిల్లలు జేరి ఏడుస్తున్నారు.

"ఏమిటోయ్ గొడవ?" అన్నారావు అడిగాడు

"అయ్యా, ఈధాన్యం విదేశాలలో యుద్ధంచేసే సిపాయిలకి పంపించాలని ఆజ్ఞాపించారు."

"అయితే ఈపిల్లలెందు కేడుస్తారు?"

"పిల్లకి పిసరెలలనుంచి గంజిమాత్రమే దొరుకుతోంది. ఇప్పు డాగంజికి లేదనిఏడ్చుతున్నారు. నీకేమి, నీ దుస్తులూ, వాలకంచూస్తే గొప్ప ఉద్యోగినిలాగున్నావు. మీకేమి బాబూ, కరువుబాధ నూరగాని. యుద్ధంలో బలవంతుడు బలహీనుణ్ణి బానిసగా చేస్తాడు. శాంతిసమయంలో భాగ్యవంతుడు బీదవాణ్ణి బానిసగా చేస్తాడు. మేము నెనుట ఓర్చి పనిచేసేవా బ్రతకలేకున్నాము. మా పిల్లలు కాలామరణం పాలవుతున్నారు. మాకున్న సంకెళ్లు మీకంటికి కనబడవు...వెళ్లు నాయనా, నీ షికారుకి సావ్వవెళ్లు..." అని ఒకడు జవాబిచ్చాడు.

ఇంకా ముందుకు వెళ్లారు.

అక్కడ అగ్రహారంగా ఉన్న అనేక వేల జనులు ఒక కాలువ త్రవ్వుతున్నారు. శేవాకారంగా ఉన్న ఒక స్త్రీ ఆమె ప్రక్కనే నిలబడి ఉన్న "ఇంకొక స్త్రీతో "నాకు విసుకుగా ఉన్నది. పిల్లలో సగం మందిని నాకిచ్చివేయి. నేను వెళ్లిపోతా" అన్నది. రెండవ స్త్రీ "వాళ్లు నా సేవకులు, నీ కెట్లా ఇస్తా" అన్నది.

మొదటి స్త్రీ:—"నీ చేతిలో ఉన్నదేమిటి?"

రెం. స్త్రీ:—ఒక ధాన్యపుగింజ, ఒక పొన్నగింజ, ఒక్క ప్రత్తిగింజ.

మొ. స్త్రీ:—ఒక్క గింజ నాకిచ్చివేయ్.

రెం. స్త్రీ:—ఇవ్వను.

మొదటి స్త్రీ భయంకరమైన అట్టహాసం చేసి తన చేతిలోనున్న గిన్నెలోని నీటి బిందువులు కొన్ని ఆ మనుష్యుల మీద చల్లింది. వెంటనే ఆ జనసమూహంలో సగంమంది క్రింద పడిపోయారు.

"ఓసీ, రాక్షసీ, ఎంతమందిని చంపావే!" అని రెండవ స్త్రీ నెత్తీ, నోరూ కొట్టుకున్నది.

"ఇప్పుడైనా సరే, నా కొక్క గింజ యియ్యి" అన్నది మొదటి స్త్రీ.

"ఇవ్వను, ఏమైనా సరే, ఇవ్వను" అన్నది రెండవ ఆమె.

మళ్లా వికృతాట్టహాసంతో ఆమె గిన్నెలోని నీటి చుక్కలు జనంపై మళ్లా చల్లింది. మిగిలిన జనంలో సగం నేల కొరిగారు.

రెండవ స్త్రీ ఏడుస్తూ పారిపోయింది.

"ఎవరండీ, ఆ స్త్రీలు?" అని లక్ష్మి రావు నడిగింది

"కృష్ణదేవత, ఆళాదేవత" అని ఎవరో అరిచారు, రావు నోరు తెరవకముందే

ఇంకా కొంచెందూరం వెళ్లారు.

ఒక ముసిలి ముసి ఒక ఎత్తయినవేళకి మీద కూర్చుని ఏదో చెప్పుతున్నాడు. "ఇతడొక్కడే కూర్చున్నాడేమిటి?"అనుకుని రావు చూచేసరికి క్రింద అలనిచుట్టూ లక్షలాదిజనం నిశ్శబ్దంగా కూర్చుని వింటున్నారు.....మాటలు వినబడటంలేదుగాని కొంచెము సేపయ్యేసరికి జనంలాగా 'రఘుపతిరాఘవ రాజారాం' అని పాడుకున్నారు. అతడుకూడ పాడబోయాడుగాని నోరు మెదపలేకపోయాడు. అంతకంతకి శబ్దమెక్కువైంది.....

పెద్దకూత ఒకటి వినబడింది. ఓడ రేవు జేరింది. ప్రక్కగదిలోని పిల్లలు "రఘుపతి రాఘవ రాజారాం" ధున్ చేస్తున్నారు.

కలవరపడిన మనస్సుతో ఆతడు "ఇంత భయోత్పాతంగా ఉన్నదా నాదేశం?" అనుకున్నాడు.....

ఓడ తీరం జేరింది..... స్వాగతమిచ్చిన లక్ష్మికీ, ప్రెస్ రిపోర్టర్లకీ అతడొక కాగితం జవాబుగా చూపించాడు .....నాటి దేశవార్తాపత్రికలలో ప్రముఖంగా ప్రకటించబడిన వార్తలలో యిది ఒకటి.

"రావు ఉద్యోగపు చివ చూడకమునుపే ఐ. సి. యస్ పదవికి రాజీనామా యిచ్చాడు. గాంధీజీని చూచుటకు సేవాగ్రామం భార్యాసమేతుడై వెళ్లుచున్నాడు. ఈ యువకుని భవిష్యత్తు చూడతగినది."

## శ్రీవేంకటాచలపతి

## సంపాదక లేఖలు

### బట్టల పంపకం

ఆర్యా, ప్రభుత్వం గ్రామసంఘాలద్వారా బట్టల పంపకం త్వరగా జరుపుకుందని ఆశించాము. దీపావళి పండుగకు ఒక్కొక్క వ్యక్తికి రెండు జేసి గజాలుచొప్పున పంచిపెడుతారని అనుకొన్నాము. కాని, ఆశలు నిరాశలైనవి గ్రామాధికారులంతా తమ కూపన్ కార్డులను తీసికొని పట్టణాలకు వెళ్లవలసివచ్చింది. తిండితీర్థాలు లేకుండా రెండు, మూడురోజులు నానా యవస్థలు పడి రిక్తహస్తాలతో ఇంటికి మరల వలసిన దుర్గతిబట్టింది. అక్టోబరు 24 తేదీ అమలు జరుపబడుకుండన్న లెక్స్టయిల్ విధానం ఏ కారణంచేతనో గాని డిశంబరునెలకు పరవులెత్తింది.

బట్టలు లభింపక పల్లెలలోని పేదప్రజానీకం దురవస్థ పడుతున్నారు. గనుక సాధ్యమైనంత త్వరలో బట్టల్ని గ్రామ సంఘాలద్వారా పంచిపెట్టకపోతే ప్రజల్లో అసంతృప్తి బయలుదేరుతుంది. ప్రజాప్రభుత్వం దీన్ని గుర్తిస్తుందని, ప్రజల అవస్థలను జ్వరలోనే తీరుస్తుందని ఆశిస్తున్నాను.

పి. రాజగోపాల్ నాయుడు,

చి. జి. గ్రా. శాం. సంఘాధ్యక్షుడు.

* * *

### ఆయుర్వేద కళాశాల

ఆర్యా!

ప్రభుత్వమువారు బెజవాడలో ప్రారంభింపవలసిన ఆయుర్వేద కళాశాలను, పరిశోధనాలయమును రాయలసీమలో ఎర్పటైనను, ముఖ్యముగా నంద్యాలలో ప్రారంభించిన ఎంతేని బాగుండును. నంద్యాల అమూల్యములయిన మూలికలు విస్తారముగా దొరకు నల్లమల పర్వతములకు సమీపమున నుండును. కాన ప్రభుత్వమువారు బెజవాడలో ప్రారంభింపబోవు ఆయుర్వేద కళాశాలను నంద్యాలలో తెరచి రాయలసీమ వాసుల ఆదరాభిమానముల చూరగొందురు గాక యని కోరుచున్నాను.—

డాక్టరు కైప రామమూర్తి,

యల్. ఐ. యం., నంద్యాల.

* * *

### ఒంగోలు రైలు ప్రమాదము ప్రభుత్వ కర్తవ్యము

ఆర్యా,

ఒంగోలు రైలుప్రమాదమునకు గురియైన వారి కుటుంబములకు ప్రభుత్వమువారు పరిహార మిచ్చవలె. ఆనాటి ప్రమాద సమయమున విపరీత శీతోష్ణ పరిస్థితి ఏమాత్రమూ లేదు. ఎవరెన్ని విచారణలు జరిపినా రైల్వేసిబ్బంది వారి అజాగ్రత్త కారణముచేతనే అట్టి దారుణము జరిగినది. మరపురాని ఘోరదుర్ఘటనలు, నష్టములు సంభవించినవి. పరిహారం విషయములో రైల్వేశాఖోద్యోగస్తులు విశాలహృదయమును జూపవలయును. ప్రభుత్వమువారు బాధ్యతవహించవలెను. ఆంధ్రప్రాంతమున జరిగిన యీ సంఘటనకు ఆంధ్ర మహాసభ ఆందోళన చేయవలెను.

డా॥ చందు సుబ్బారావు,

ఆంధ్ర మహాసభ స్థాయిసంఘ సభ్యుడు.

### రేషనింగు విధానంలో అవకతవకలు

ఆయ్యా, మద్రాసుమంత్రివర్గంవారు బట్టలు, పంచదార విషయంలో నిర్ణయించిన రేషనింగు విధానం చాలా అవకతవకగా నున్నది. మద్రాసులో ఉండేవారి కొకమాదిరిగానూ, ఇతరచోట్ల ఉండేవారికొక విధంగానూ రేషన్లు ఏర్పరచారు. ఈ తేడా ఎందుకో బోధపడడం లేదు. ఇది ఆత్మగౌరవంకల ప్రతివారికీ చికాకు కలిగిస్తోంది.

రాష్ట్రమంతటికి ఒక పద్ధతిని వర్తింపచేయడం, సమంజసమూ, సముచితమూ, అవుసరమునూ. ప్రభుత్వం ఈ పొరపాటును వెంటనేసవరించుకొంటుందనిఆశిస్తున్నాను

జి. ఆర్. త్రివేది,

రాజమండ్రి.

* * *

ఆర్యా, ఇన్‌ఫార్మల్ రేషనింగు ఏరియా క్రిందనున్న ఈ గ్రామములో పండుగలకు గాను ప్రత్యేకంగా వారివారి రేషను కార్డులపై, పెద్దలకు 2 గజాలు, పిల్లలకు 1 గజము చొప్పున గుడ్డ— నిచ్చుటకు స్థానికప్రభుత్వమువారు ఏర్పాటు చేసియున్నను సవరు సాహాయ్యమును ప్రజా సామాన్యము పొందజేశున్నారు.

రేషను కార్డుల ననుసరించి పర్‌మిట్లు ఇవ్వడానికి ఎర్పాటు అయిన అధికారి, కస్వాపురం గ్రామ ప్రజలకు—స్త్రీలకు ధోవతులు, కూలిపని చేయువారికి వారు కోరిన ముతకగుడ్డ స్టాకు ఉండినను ఇవ్వక అక్కరకురాని జనుము దోవతులు ముడి పెట్టవేయూ జరుగుచున్నది. "నిరుపయోగపు గుడ్డలు ఎందు"కని ప్రజలు తరపున ఆ గ్రామకమిటీ ప్రశ్నించుటగారు అడుగగా, "మేమిచ్చినది మీరు తీసుకపోవడమే మీ విధి, కాని, మీరు కోరినది ఇచ్చుటకు నేను ఇక్కడుండు మీ నౌకరు గాదు" అని ఆ అధికారి అన్నాడు. ఇక్కడ 14 వ నుంబరుగలిగిన స్థానిక డిప్యూటి కలెక్టరు గారితో సదరు సంగతులు మొఱపెట్టవలెనైనది. డిప్యూటి కలెక్టరుగారు ఆ అధికారిని పిలించి మందలించగా, తదుపరి లక్షని సరిగా పర్‌మిట్లను మార్చి వారి వారికి కావలసిన గుడ్డను కొంతమట్టుకు ఇవ్వవలెనైనది.

ఇక చక్కెర, కంబిపప్పు విషయం చెప్ప సాధ్యముకాదు పండుగలకై ప్రత్యేకకోటా కేటాయించినను ప్రజలు రోజూ డిపోలకు పోయి "స్టాకులేదని" తిరిగి రావవలే. స్టాకు లేదంటారా అంటే లేకపోలేదు. హోల్‌సేల్ డిస్ట్రిబ్యూటర్ల వద్ద స్టాకు నిలువ చాలారోజులనుంచి ఉండి ముగ్గి పోతూవున్నది.

గనుక అధికారులు తనఘన్య వెంటనే తీసుకొని, ఉన్న సరుకును ప్రజల అందుబాటులోఉంచగలందులకై కోరుచున్నాను

పూ. ఆంజనేయులు,

తిమ్మనపల్లె.


దీపావళి అభినందనములు

మీకు మా హృదయపూర్వకాభినందనములు. మీకును మీకుటుంబమునకును సంతోషప్రదమగు దీపావళిని కోరుచున్నాము.

మీ గృహములకు వజ్రములు కూడ ఆనంద సంధాయకములు కాగలవు. కొత్త సరుకు లిటీవలనే వచ్చినవి. నిర్గుదేరిన ఉత్తమ సంస్థ బాపాలాల్.

బాపాలాల్ అండ్ కంపెనీ,

రత్నబజారు, మద్రాసు.



Gevaert FILMS

ఇవి యిప్పుడు దొరుకుచున్నవి.

- ఎక్స్‌ప్రెస్ సూపర్ క్రోమ్ (80o)
  పగటి వాడుకకు తగిన రోల్ ఫిల్మ్, హైస్పీడ్, ఎక్స్‌పోజర్ లాటిట్యూడ్.
- పాన్‌క్రోమోసా మైక్రోగ్రాన్ (27o)
  అన్నిరకాల ఎన్‌లార్జి మెంట్సుకు, పనికి వచ్చును.
- పాన్‌క్రోమోసా (32o)
  లోపలి ఫోటోగ్రాఫింగుకు తగినది.




మీ లోకల్ ఫోటో డీలరును చూడుడు.



ధీమోసిన్

జీవితమును నిరపాయ మొనర్చును

సంవత్సరాలకొలదీ కావించిన విస్తార పరిశోధన, కష్టతర పరిశ్రమ ఫలితముగా చిగుళ్లనుండి కారెడు రక్తము నాపుటకు, కదులుచున్న దంతములకు ఆ మోఘ ఔషధమైన ఈ 'ధిమోసిన్' లోకమున కర్పించుచున్నాము. చిగుళ్లనుండి రక్తము, కదిలి వదులుగానున్న దంతములు, సందులనుండి, పండ్ల మూలములనుండి కారెడు చీము, మొదలగునవి అపాయకరములైన వ్యాధులగు, పయోరియా, చీముకారుట, దీర్ఘ మలబద్ధకము, తీవ్రమైన కడుపునొప్పి. కీళ్లమంటలు, చర్మవ్యాధులుగా మారునని, ప్రముఖులైన వైద్యశాస్త్ర పండితులు చెప్పుచున్నారు.

కాని, సకాలములో 'ధిమోసిన్' యుపయోగించినట్లయితే హానికరములైన వ్యాధులనుండి రక్షించి, ఏవిధమైన ఆరోగ్యభంగము కలుగకుండ కాపాడును. దీని పునరుజ్జీవన గుణములు ప్రమాదహేతువగు వ్యాధుల పెరుగుదలను అరికట్టి, నోటిని శుభ్రముగా నుంచును. ఇది దంతములకు కాంతిని చేకూర్చి, బలిష్ఠములైన చిగుళ్లను పెంచును.




Gargle, Spray or rinse with "THYMOCIN" the sure cure for all dental and mouth troubles.

సోల్ ఏజెంట్లు:-టి. ఎం. తాకూర్ & కంపెనీ, 43, చర్చిగేట్ స్ట్రీట్, బొంబాయి



దొరకుచున్నది!

'QUINACRINE' BRAND

MEPACRINE HYDROCHLORIDE

MSB

క్వినాక్రైన్ బ్రాండు

మెపక్రైన్ హైడ్రోక్లోరయిడ్ దొరకుచున్నది

మీ డాక్టరును సంప్రతించండి

15 బిళ్ళల సీసా 9 అణాల చొప్పున అనుకూలమయిన సీసాలలో కమిట్టు లందరికిద్దరు దొరుకును.

అసలైన క్వినాక్రైన్ బిళ్ళ ప్రతిదానిమీదను ఏ అక్షరం ఒత్తబడి ఉన్నది.

Manufactured by

మే అండ్ బేకర్ లిమిటెడ్., డాగెనహాం

మే అండ్ బేకర్ (ఇండియా) లిమిటెడ్‌చే సంపాకము చేయబడుచున్నది.